## అటవీ అధికారుల సమాఖ్య దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడిగా పవన్‌కుమార్

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 24 (ప్రభాతవార్త):** అటవీ అధికారుల సమాఖ్య దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడిగా గజ్వేల్ అటవీ సెక్షన్ అధికారి పవన్‌కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో జాతీయ అటవీ అధికారుల సమాఖ్య ఎన్నికలు నిర్వహించారు. అలాగే అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన డిప్యూటీ రేంజ్ అధికారి మహమ్మద్ మోజం అలీఖాన్, ఆల్ ఇండియా జాయింట్ సెక్రటరీగా మెదక్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఆజం హుస్సేన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అటవీ అధికారుల సమాఖ్య ఎన్నికల్లో గజ్వేల్ సెక్షన్ అధికారి పవన్‌కుమార్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల అటవీ అధికారు సంఘం, అటవీ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జాతీయ కార్యవర్గంలో పవన్‌కుమార్‌కు అవకాశం దక్కడం ద్వారా అటవీ అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి

**నారాయణఖేడ్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మాదిగాలకే కేటాయించాలని మాదిగా రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ అలిగే జీవన్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన నారాయణఖేడ్‌లో మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజక వర్గం ఎస్సీలలో మాదిగులు జనాభా అత్యధికంగా ఉందన్నారు. మాదిగ సామాజిక వర్గం జనాబా యాభై వేల ఓట్లు ఉన్నాయన్నారు. దామాషా ప్రకారం ఖేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాదిగ కులాలకు కేటాయించాలన్నారు. ఎస్సీలలోఉన్న మాదిగాలు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. నియోజకవర్గంలో మాదిగాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేశారని చెప్పారు. జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు సంజీవరెడ్డి చొరవ తీసుకుని చైర్మన్ పదవి మాదిగాలకే ఇవ్వాలని ఆయన కోరారు. ఈనెల 26 నుంచి ఆయా గ్రామాల్లో చైతన్య సదస్సులు నిర్వహించి జనవరిలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణమాదిగతో తహసీల్దార్ గ్రౌండ్‌లో మాదిగల శక్తి ప్రదన్శన, భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అలిగే జీవన్ తెలిపారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

### ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే
## పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి
### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించేదిశగా అధికారులు కృషిచేయాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. కార్యక్రమంలో డిఆర్వో నాగ రాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ అర్యా, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు
### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రజలకు, క్రైస్తవులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మంగళవారం క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను, క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. క్రైస్తవులు క్రిస్మస్ వేడుక సంతోషంగా జరుపుకోవాలని అకాంక్షించారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని..అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి
### బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్




మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** నేడు(బుధవారం) మెదక్ పట్టణానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఇప్పుడు మరిచిన విషయం గుర్తు చేస్తూ బీజేపీ మెదక్ జిల్లా పక్షాన ఆరు ప్రశ్నలు వేస్తున్నామని, వీటికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మెదక్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా విచ్చేస్తున్నప్పుడు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కావచ్చు, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ కావచ్చు.. ఆ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు నల్లబ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసినటువంటి అభివృద్ధి నిరోధకులు అయినటువంటి మీరు మెదక్ అభివృద్ధి గురించి ఎలాంటి నిధులను ఇస్తున్నారో ముందుగా చెప్పాలని డిమాండ్ చేశారు. చర్చి అభివృద్ధికి 29 కోట్ల రూపాయల నిధులను మేము స్వాగతిస్తున్నామని, గతంలో బీఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏడుపాయల అభివృద్ధికి 100 కోట్లు జీవో ఎంఎస్ నెంబర్ 378/2023 ద్వారా ఇచ్చిన జీవోను కొనసాగిస్తారా, పునఃపరిశీలిస్తారా, కొత్త జీవో తీసుకొస్తారా, ఎంత నిధులు ఇస్తారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి మెదక్ రామ్‌దాస్ చౌరస్తాలో, అదేవిధంగా నర్సాపూర్ బహిరంగ సభలో ఇచ్చిన హామీలను నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభం, మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలుపుతామని చెప్పినటువంటి హామీలు నెరవేర్చిన తరువాత మళ్ళీ కొత్త హామీలు ఇవ్వడానికి రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. మెదక్‌లో మూతపడిన పీజీ కళాశాల, మహిళా కళాశాల ఎప్పుడు తెరుస్తారని అడుగుతున్నామన్నారు. అవుసులపల్లి నుంచి రాజ్‌పల్లి వరకు బైపాస్ రోడ్డు ఎప్పుడు ప్రారంభం చేస్తారన్నారు. మెదక్ నుంచి సిద్దిపేటకు తరలించిన ఫారెస్ట్ కార్యాలయాలు ఎప్పుడు మెదక్ తీసుకొస్తారన్నారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఒక టేబుల్, నాలుగు కుర్చీలకే పరిమితమా, డిగ్రీ కళాశాల ఫ్యాకల్టీ లేని డిగ్రీ కళాశాల రామాయంపేటలో ఉందని ఫ్యాకల్టీని ఎప్పుడు నియమిస్తారన్నారు.అదేవిధంగా హాస్పిటల్‌లో డాక్టర్లను ఎప్పుడు నియమిస్తారని, రామాయంపేట సబ్ కోర్టును ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నటువంటి ప్రతిపాదనలలో మెదక్ జిల్లాను ఎందుకు విస్మరించారో చెప్పాలన్నారు. మెదక్‌నుంచి బీదర్, మెదక్ నుంచి గజ్వేల్ హైవే ప్రతిపాదనలు పంపాలని, అదేవిధంగా మెదక్ నుంచి మిర్జాపల్లి రైల్వే స్టేషన్ వరకు పంపాలని, పంపితే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలను ముందు నిలబెట్టుకొని కొత్త అభివృద్ధి పనులను ప్రారంభించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు బీజేపీ మెదక్ జిల్లా ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి, మోర్చాల జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, సతీష్, బెండ వీణ, మండల అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయంలో టూరిజం మాజీ చైర్మన్ పూజలు

**ఝరాసంగం, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పార్వ దేవి సమేతంగా కొలువుండి భక్తులతో దక్షిణకాశీగా పూజలందుకుంటున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని మంగళవారం టూరిజం డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ చైర్మన్ కుటుంబ సభ్యులను ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో మాజీ చైర్మన్ కుటుంబ సభ్యులతో స్వామి వారికి రుద్రాభిషేకం, గుండం పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, ఆలయ మాజీ చైర్మన్ వెంకటేశం గుప్తా, ఆలయ రికార్డు అసిస్టెంట్ రమేష్, వీరన్న, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాకు నేడు సిఎం రేవంత్‌రెడ్డి రాక

*** తొలిసారి ఏడుపాయలకు, మెదక్ చర్చిల సందర్శన * రూ. 450 కోట్లతో మెదక్ అభివృద్ధికి శంకుస్థాపన**

**సంగారెడ్డి ప్రతినిధి/పాపన్నపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

మెదక్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 450 కోట్లతో పలు అభివృద్ధి పనులను బుధవారం నాంది పలకనున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి మెదక్ పర్యటనకు సుముఖం కావడమే కాకుండా నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయించడంతో మెతుకు సీమ రూపురేఖలు మారిపోనున్నాయి.



ఏడుపాయల వనదుర్గా భవాని మాత క్షేత్రం దృశ్యం

**సిఎం పర్యటన ఇలా...**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మెదక్ పర్యటన వివారలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం 11.05 గంటలకు సిఎం రేవంత్‌రెడ్డి ఏడుపాయల క్షేత్రానికి చేరుకుని 11 గంటల 10 నిమిషాల నుంచి 11.40 నిమిషాలకు వనదుర్గా భవాని మాతను దర్శించుకుని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ఏడుపాయల నుంచి మెదక పట్టణంలోని చర్చికి రోడ్డు మార్గం లో 11.45 గంటలకు బయలుదేరి చర్చికి చేరుకుని క్రిస్మస్ శతాబ్ది వేడుకల్లో పాలొంటారు. చర్చి అభివృద్ధి కోసం శంకుస్థాపనలు చేస్తారు. 12.25 నిమిషాలకు జిల్లా ఎస్‌పి కార్యాలయంకు చేరుకుని 12.40 నిమిషాలకు హెలికాప్టర్‌లో బేగంపేట విమానాశ్రయానికి సిఎం రేవంత్‌రెడ్డి చేరుకోనున్నారు.

**నాయకుల జోరు..ఫ్లెక్సీల హోరు...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెదక్ రాకను పురస్కరించుకుని స్థానిక నాయకుల్లో ఉత్సాహం ఊపందుకుంది. ఏడుపాయలక్షేత్రం పూర్తిగా ఫ్లెక్సీలతో నిండిపోయింది. ఏడుపాయల మూడో బ్రిడ్జ్ దగ్గర హెలిప్యాడ్ స్థలాన్ని ఏర్పాటుచేశారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంగుండా ఆలయం వరకు వాహనంలో బయలుదేరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఆలయ ప్రాంగణంలో మంజీరనది ఒడ్డున పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం మిడియాతో ఆయన మాట్లాడనున్నారు. ముఖ్యమంత్రి పర్వటన సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం బందోబస్తు ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాకతో ఏడుపాయల్లో భారీ ఏర్పాట్లు చేయడంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంతప్ప, గోవింద్ నాయక్, రమేష్, సతీష్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి బిజీబిజీగా పనుల నిర్వహణలో నిమగ్నమయ్యారు.



సిఎంపర్యటనపై అధికారులకు సూచనలిస్తున్న చీఫ్‌సెక్యూరిటీ అధికారి ప్రకాశ్

## సిఎం రాకకు ముస్తాబవుతున్న ఏడుపాయల
### -ఏర్పాట్లను పరిశీలించిన చీఫ్ సెక్యూరిటీ, ఐజి

**పాపన్నపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త:** దేశంలోనే రెండవ పెద్ద వనదుర్గా భావాని మాత ఆలయం ముఖ్యంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాకకు ముస్తాబవుతోంది. ఈ నెల 25న ఉదయం ఏడుపాయల వనదుర్గా భవాని మాతను సిఎం దర్శించుకుని పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపనలు చేయనున్న తరుణంలో దేవాదాయ ధర్మాదాయ, పంచాయతీ రాజ్, పోలీసు అధికారులు సిఎం సభ ఏర్పటుకు తుది రూపు రేఖలు దిద్దారు.

**పర్యవేక్షించిన సిఎంఓ అధికారి...**

సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నందున మంగళవారం సిఎం కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారి ప్రకాశ్, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్‌తో కలిసి ఏడుపాయలను సందర్శించి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి సిఎం ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్, రూరల్ సిఐ రాజశేఖర్, తహసీల్దార్ సతీష్, పంచాయతీరాజ్ ఈఈ జగదీశ్వర్, డీఈ పాండురంగరెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, ఆలయ ఇఒ చంద్రశేఖర్ ఉన్నారు.

**పనులను పర్యవేక్షించిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి...**



సిఎం ఏరాట్లను పరిశీలిస్తున్న ఐజి చంద్రశేఖర్‌రెడ్డి

సిఎం పర్యటనను పురస్కరించుకుని ఏడుపాయల్లో నిర్వహించిన ఏర్పట్లను మంగళవారం ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా ఎస్‌పి ఉదయ్‌కుమార్ రెడ్డితో కలిసి పనులను పర్యవేక్షించారు. ఐజి వెంట మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్, మెదక్ స్పెషల్ బ్రాంచ్ సీఐ సందీప్‌రెడ్డి, రూరల్ సిఐ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

**వనదుర్గామాతను దర్శించుకోనున్న సిఎం రేవంత్‌రెడ్డి...**

ఈనెల 25వ తేదీన ఏడుపాయల్లో కొలువున్న వనదుర్గా భవాని మాతను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దర్శించుకోనన్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని రోడ్డు మార్గంలో మెదక్‌లోని చర్చికి చేరుకుని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నారు.

# విద్యారంగానికి బడ్జెట్ పెంచాలి
### టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి




మాట్లాడుతున్న చావ రవి

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబరు 24 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) నిజామాబాద్ జిల్లా 6వ మహా సభ మంగళవారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రతి ఏటా ఒక్కో శాతం బడ్జెట్‌ను తగ్గిస్తూ తొమ్మిది సంవత్సరాల్లో 14 శాతం నుండి 6 శాతానికి తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిందని, కానీ బడ్జెట్‌లో కేవలం 7 శాతం కేటాయించడం సరికాదన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని చేసిన విధ్వంసాన్ని సరిచేయాలంటే తక్షణమే నిధులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న పర్యటనలను మరింత వేగవంతం చేయాలని, తల్లిదండ్రుల నుండి, సమాజంలోని మేధావి వర్గం, ఉపాధ్యాయుల నుండి తగిన సూచనలు తీసుకోవాలని, ఈ సందర్భాన్ని తల్లిదండ్రులు, మేధావులను ఉపయోగించుకుని విద్యారంగ అభివృద్ధి కోసం విద్యా కమిషన్‌కు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. అదేవిధంగా 317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరినీ తమ సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగుల పట్ల మరణ శాసనంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడిని కేటాయించాలన్నారు. పండిట్, పిఇటి అప్‌గ్రేడేషన్‌కి ముందున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల ప్రమోషన్ల కోసం ఎస్జీటీలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. పెండింగ్ డీఏలను ప్రకటించాలని, పీఆర్సీ రిపోర్టును వెంటనే తెప్పించుకోవాలని, ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉండి మూలుగుతున బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ మంజూరు చేయాలని, ఎస్ఎస్ఏ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను, ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, రెసిడెన్షియల్ స్కూల్ టైమింగ్స్ సాధారణ పాఠశాలల మాదిరి మార్చాలన్నారు. రెసిడెన్షియల్, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీ, హాలిడే డ్యూటీ నుండి మినహాయించాలని, ఎయిడెడ్ టీచర్లకు ప్రతి నెల వేతనాలు అందించాలని, మోడల్ స్కూల్ టీచర్లకు ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభించాలని, ఎయిడెడ్, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్లతో భర్తీచేయాలన్నారు. మధ్యాహ్న భోజన ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారులుగా కె.అశోక్, పరిశీలకులుగా వై.జ్ఞానమంజరిలు రాబోయే రెండు సంవత్సరాలకు మెదక్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి , శ్రీనివాసరావు, పద్మారావు, రవీందర్ రెడ్డి, కవిత, అజయ్ కుమార్, సుధాకర్, నగేష్, రవి, శేఖర్, నాగుల్ మీరా, యేసయ్య, అశోక్, భూషణం, ప్రేమ్ కుమార్, షాకిర్ అలీ, నరసింహులు, పోచయ్య, రమేష్ రాజు, కేవీర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమట్టి రవాణను అరికట్టాలి
### కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు



టిప్పర్లలో తరలిస్తున్న నల్లమట్టి తరలిస్తున్న దృశ్యం

**హత్నూర డిసెంబరు 24,ప్రభాతవార్త:** మండలంలోని తుర్కలఖనాపూర్ గ్రామ పరిధిలోని బుడుమయ్య కుంటనుండి అక్రమంగా నల్లమట్టి తకలింపును ఆపాలని కోరుతూ బుడుమయ్య కుంట అయకట్టు రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రాత్రిపూట హిటాచి ద్వారా, టిప్పర్లలో తరలిస్తున్నారని పేర్కొన్నారు. వద్దని వారించినా ఆపడంలేదన్నారు. హత్నూర రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని రైతులు పేర్కొన్నారు. మట్టి తరలిస్తే నీటినిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని రైతులు అందోళన వ్యక్తం చేశారు.

## దత్తాత్రేయుడిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని గాణగాపూర్‌లో కొలువైవున్న దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ మంగళవారం దర్శించుకున్నారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని దత్తాత్రేయుడిని దర్శించుకున్నట్లు చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ పేర్కొన్నారు. చైర్మన్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు వీరశెట్టి, శెట్టి శంకర్, విక్రమ్ లాల్, బసవరాజ్, మల్లికార్జున్, శంకర్ ఉన్నారు.

# ముఖ్యమంత్రి గారూ...మెదక్ అభివృద్ధిని పట్టించుకోండి
### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బైరామ్‌కుమార్ బహిరంగ విన్నపం

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా కేంద్రానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బైరామ్ కుమార్ వినూత్నంగా బహిరంగ విన్నపం చేశారు. రామాయంపేట మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ బుధవారం మెదక్‌కు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ పలు విన్నపాలు చేశారు.గత ప్రభుత్వ పాలనలో మెదక్ జిల్లా నిర్లక్ష్యానికిగురై అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దురదృష్టవశాత్తు గత పాలకులు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన కుటుంబం కావడం వల్ల రాష్ట్ర ప్రజలు, నాయకులు సహజంగానే అభివృద్ధి చెంది ఉంటుందని అనుకోవచ్చు కానీ వాస్తవంగా ఆనాడు ఉమ్మడి మెదక్ జిల్లా ఉన్నప్పుడు అభివృద్ధి అంత మెదక్‌కు పై వైపున ఉన్న సంగారెడ్డి, పటాన్‌చెరు వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగిందని చెప్పారు ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలకుల ప్రాంతం సిద్దిపేట కావడం వల్ల ఆ ప్రాంతానికే అభివృద్ధి పరిమితమైందని తెలిపారు. మెదక్‌లో ఉన్న ఆఫీసులు తరలించుకుపోవడమే కాకుండా నిధుల కేటాయించకుండా నిర్లక్ష్యం చేసి మెదక్ జిల్లాను అపహాస్యం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరు మెదక్ జిల్లాది, నిధులు అన్ని గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లా పేరుతో అన్యాక్రాంతం అయిన మాట బహిరంగ రహస్యమే అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి మా ప్రాంత,వారి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ఉద్దేశించి ఈవిడ నా పెద్దబిడ్డ...మీరు నాబిడ్డను గెలిపిస్తే అభివృద్ధి పరిగెత్తిస్తా అని బహిరంగ సభలో ప్రజల ముందు హామీ ఇచ్చి గద్దెనెక్కగానే, మెదక్ నియోజవకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదదన్నారు. మాజీ ముఖ్యమంత్రి మేనల్లుడిది మాపక్క నియోజకవర్గమని మెదక్‌జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా నియమిస్తే, అభివృద్ధి చెందుతామని ఆశపడ్డాం కానీ...మా ఆశలు ఆడియాసలే అయ్యాయని అన్నారు. అభివృద్ధిమాట అటుంచుతే, ఉన్న ప్రభుత్వ ఆఫీసులు, మంజూరైన మెడికల్ కాలేజీ కూడా తన నియోజకవర్గానికే ఎత్తుకెళ్లాడని ఆరోపించారు. మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి డి.జి.765 రోడ్డును అతని నియోజకవర్గంలో 4 వరుసలు, మధ్యలో డివైడర్‌తో నిర్మించుకొని, మా నియోజకవర్గం పరిధిలో మాత్రం 2 వరుసల 10 మీటర్ల రోడ్డు నిర్మించాడని ఉదహరించారు. ప్రస్తుతం తమరి ప్రభుత్వంలో మా గౌరవ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు చొరవతో మెదక్ కు మెడికల్ కాలేజి, నర్సింగ్ కలేజీలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరవుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన మా మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు రూ. 500 కోట్ల నిధులు కేటాయించాలని వేడుకుంటున్నట్లు తెలిపారు.రామాయంపేట మండల అభివృద్ధికి 200 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించాలని వేడుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గావు భాస్కర్, బైరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బైరామ్ కుమార్

## సిద్దిపేటలో కల్లు డిపోలు, దుకాణాలపై యాంటీ నార్కొటిక్స్ బ్యూరో అధికారుల దాడులు
### 13 గ్రాముల అల్ప్రాజోలమ్, 800 లీటర్ల కల్తీకల్లు స్వాధీనం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్దిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న కల్లు దుకాణాలు, డిపోలపై యాంటీ నార్కటిక్స్ బ్యూరో అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 13 గ్రాముల అల్ప్రాజోలమ్, 800 లీటర్ల కల్తీకల్లు సీసాలు 1118 స్వాధీనం చేసుకున్నారు. కల్లు డిపోలలో కల్లు దుకాణాలలో కొంత మంది యజమానులు,కల్లు విక్రయించేవారు ప్రభుత్వం నిషేధించిన అల్ప్రాజోలమ్‌ను కల్లులో కలిపి వినియోగదారులకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు టిజిఎన్ఎబి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్‌పిలు ఉపేందర్, పుష్పంకుమార్, సోమనాథం, సిద్దిపేట ఏసీపీ మధు, సిద్దిపేట పట్టణ సీఐలు వాసుదేవరావు,ఉపేందర్, విద్యాసాగర్ లతోకలిసి ఏకకాలంలో కల్లు డిపోలు, దుకాణాలపై దాడులు నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని భారత్‌నగర్ కల్లు డిపో-2, ఇందిరమ్మ కాలనీ కల్లు డిపో-3, పటేల్‌పుర కల్లు డిపోతో పాటు రంగధాంపల్లి కల్లు దుకాణంలో దాడులు నిర్వహించారు.

**పోలీసుల అదుపులో నిందితులు**

సిద్దిపేట పట్టణం భారత్‌నగర్‌కు చెందిన పల్లె రాములుగౌడ్(57), ఇందిరమ్మ కాలనీకి చెందిన అంబటి రాజు(55) పటేల్‌పురకు చెందిన పల్లె అంజయ్యగౌడ్, రంగధాంపల్లికి చెందిన బోడిగే శ్రీనివాస్‌గౌడ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు మంగళవారం తెలిపారు. గాదగోని ప్రకాష్‌గౌడ్, గాదగోని శ్రీనివాస్‌గౌడ్, పల్లె అనిల్, ముండ్రాయి రాజు, గడ్డమీది రాజుగౌడ్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు మాట్లాడుతూ అల్ప్రాజోలమ్‌ను ప్రభుత్వం నిషేధించడం జరిగిందని.. కొంత మంది కల్లు వ్యాపారులు డబ్బు సంపాదనలో మత్తు పదార్థం కలిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కల్లులో అల్ప్రాజోలం కలిపినట్లు తెలిస్తే వెంటనే 8712671111 లేదా యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నంబరు 1908 సమాచారం అందించాలన్నారు.

## హైనా దాడిలో 8 గొర్రె పిల్లలు మృతి

**చిన్నకోడూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కమ్మర్లపల్లిలో మంగళవారం అడవి జంతువు హైనా దాడి చేయడంతో 8 గొర్రె పిల్లలు మృతి చెందినట్లు బాధితుడు జక్కుల మల్లయ్య తెలిపారు. హైనా దాడి చేసిన సంఘటనలో రూ.40 వేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.ప్రభుత్వ పరంగా బాధితున్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



హైనా దాడిలో మృతి చెందిన గొర్రెలు

## విద్యార్థులు అన్ని మతాలను గౌరవించాలి



గాయత్రినగర్‌లోని జెన్‌నెక్ట్స్ పాఠశాలలో సెమ్మి క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు.

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** విద్యార్థులకు మన సాంస్కృతి సాంప్రదాయాలతో పాటు అన్ని మతాలను గౌరవిస్తూ ఆయా వేడుకలను వాటి ప్రాముఖ్యతలను తెలియజేయడం జరుగుతుందని జెన్‌నెక్ట్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీలత అన్నారు. గాయత్రి నగర్‌లోని జెన్‌నెక్ట్స్ స్కూల్‌లో మంగళవారం సెమ్మి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు బాలఏసు జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన క్రిబ్(పశువుల కొటం) ఎంతగానో ఆకట్టుకుంది. ఇతరుల పట్ల ప్రేమానురాగాలను చూపడంతో పాటు శాంతి, దయ, కరుణ వంటి వాటిని ఏసుక్రీస్తు తెలియజేశారని ఈ లోకంలో పాపులను క్షమించేందుకు లోకరక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించారని ఈ వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల సియివో జితేంద్ర, మానేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు



గుండంలో స్వామి వారి చక్రస్నానం

**అల్వాల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** దేవుని అల్వాల్‌లోని చారిత్రాత్మకమైన గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిసాయి. ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు ఆఖరి రోజు స్వామి వారికి హవనము, పూర్ణాహుతితో పాటుగా ఆలయ గుండంలో చక్రస్నానం క్రతువు ను పండితులు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం సాయంత్రం శ్రీ పుష్పయాగం, ద్వాదశ ఆరాధనతో ఉత్సవాలకు ముగింపు జరిగింది.

## ఉద్యమంలో పోరాడిన కవులు, గేయ రచయితలకు సన్మానం

-ఉద్యోగుల హెల్త్‌స్కీం అమలు కోసం సిఫార్సు చేస్తా: ఎమ్మెల్సీ కోదండరాం



ఎమ్మెల్సీ కోదండరాంను సన్మానిస్తున్న మహిళా పెన్షనర్ల ఫోరం సభ్యులు

**గచ్చిబౌలి, డిసెంబరు 24 ప్రభాతవార్త** తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన కవులు, గేయ రచయితలు, ప్రముఖులను తెలంగాణ ప్రభుత్వ మహిళా పెన్షనర్ల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గచ్చిబౌలి లోని టిఎన్‌జిఒ కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం, గేయ రచయిత అందెశ్రీ, రచయిత, పాత్రికేయులు పాశం యాదగిరి, కవి, సినీగేయ రచయిత జయరాజ్, శిల్పి ఎక్కా యాదగిరి రావులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం మరో ఉద్యమానికి నాంది కలికే విధంగా స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత హెల్త్ స్కీం అమలు అయ్యే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని అన్నారు. అందెశ్రీ మాట్లాడుతూ ఏ ఉద్దేశ్యంతో మనం తెలంగాణను సాధించుకున్నామో దానికి విరుద్ధంగా గత 10 సంవత్సరాలుగా మోసగించబడ్డామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ మహిళా పెన్షనర్ల ఫోరం చైర్‌పర్సన్ ఉమాదేవి, కన్వీనర్ ఎస్‌ఎంఎల్ నాగమాంబ, కో చైర్‌పర్సన్ ధనలక్ష్మిలతో పాటు శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మాజీ టిఎస్‌పిఎస్‌సి సభ్యులు విఠల్, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, తెలంగాణ జెపిసి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంట్రెక్ట్ మజ్దూర్ మహాసంఘ్ సర్వసభ్య సమావేశం

**చిక్కడపల్లి డిసెంబరు 24 ప్రభాతవార్త:** హర్యానా రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతకు, వేతనంతో కూడిన జీవో జారీ చేసిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే తరహాలో కాంట్రాక్ట్ కార్మికులను ఆదుకోవాలని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి వి.రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని తెలంగాణ కాంట్రెక్ట్ మజ్దూర్ మహాసంఘ్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దాదాపు వంద మంది కార్మికులు పాల్గొన్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ హరియాణా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రెక్ట్ కార్మికులకు ఉద్యోగభద్రత, సామజిగా భద్రత, వేతనములో పెరుగుదల చేస్తూ జీవో వల్ల అక్కడి కార్మికులకు ఎంతోమేలు జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రెక్ట్ లేబర్ యూనియన్ ఉపాధ్యక్షుడు రంగారావు, బిఎంఎస్ సీనియర్ నేత వెంకటేశం గారు. అల్ ఇండియా కాంట్రెక్ట్ లేబర్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాధాకృష్ణన్, కాంట్రెక్ట్ లేబర్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాస్, ఎ.శంకర్, ఎ. రాము తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## 27న రెండు నవల ఆవిష్కరణ

**సైఫాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:**

ఇందిరాపార్కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లోని సాధిక్ వేదిక వద్ద ఈ నెల 27వ తేదీ సాయంత్రం తాను రచించిన రెండు నవల ఆవిష్కరణ, పరిచయం కార్యక్రమం జరుగుతుందని రచయిత డా.సంధ్యావిప్లవ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించి ఆమె మాట్లాడారు. సాయంత్రం 4 గంటలకు 'అరుణిమ' నవలను బిసి కమిషన్ మాజీ చైర్మన్ బి.ఎస్.రాములు ఆవిష్కరిస్తారని, ముఖ్య వక్తలుగా డా.కోయి కోటేశ్వర్‌రావు, పివోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ పాల్గొంటారని, రాత్రి 7 గంటలకు త్రికాల నవల ఆవిష్కరణ జరుగుతుందని, ముఖ్యఅతిథులుగా ప్రముఖ పాత్రికేయులు సతీష్‌చందర్, ప్రొఫెసర్ సి.కాశీం పాల్గొంటారని చెప్పారు.

## రియల్ ఎస్టేట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం




ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ కోదండరామ్

**చిక్కడపల్లి డిసెంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. సోమవారం తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ సుమారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆ దిశగా మీరు చేసే సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి అసోసియేషన్ను బలోపేతం చేద్దామని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రియల్ ఎస్టేట్ రంగాన్ని గుర్తిస్తూ వ్యాపారస్తులకు ఏజెంట్లకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న పేద అసోసియేట్లకు ఆరోగ్య కార్డులు అందజేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్న గ్రేటర్ ప్రాజెక్ట్స్ ఎండి సయ్యద్ ఇమామ్, కరుణాకర్లకు అసోసియేషన్ తరపున జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దిరాజు, శ్రీధర్, కార్యదర్శులు లక్ష్మణరావు, బొమ్మ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రహీముద్దీన్ రవీందర్ గౌడ్ , రియాజ్,కాటేపల్లి జనార్ధన్ ,సెల్ వెంకన్న, నిర్మలారెడ్డి ,సుజాత ,వనజ,, రాజిరెడ్డి, సంతోష్, కరుణాకర్, పేరం వెంకటేశ్వర యాదవ్, తివారి, వెంకటేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, కాకునూరు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల మరణాలకు స్పందించని కాంగ్రెస్ సర్కార్

-దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



ప్రసంగిస్తున్న దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

**చిక్కడపల్లి డిసెంబరు 24 ప్రభాతవార్త:** అల్లు అర్జున్ విషయం పైన రాజకీయాలు మానుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో జరిగిన సమావేశంలో కృష్ణస్వరూప్ మాట్లాడారు. ప్రభుత్వ గురుకుల పాఠశాల. కాలేజీ ల్లో ఫడ్ పా యిజన్ తో చాలా మంది చనిపోతున్నా రేవంత్ రెడ్డి మంత్రులు ఎటువంటి చర్యలు తీసికొలేదని.. వారి నిరక్ష్యం వలన ఇప్పటి వరకూ 48 వరకూ దళిత బిడ్డలు ప్రాణాలు పోయినా అసెంబ్లీ లో ప్రస్తావన చేయకపోవడం దళితుల పట్ల కుల వివక్షత అని విమర్శ చేసారు. గురుకులాల్లో అనుమాస్పద మరణాలు. ఆత్మ హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం యంత్రాంగం. మ్మెల్యే. మంత్రులు నోరు మెదపతలే దన్నారు. ఈ వన్నీ సర్కార్ హత్యాలెన్నారు. సంక్షేమ శాఖ అధికారులు పత్తా లేకుండా పోయారన్నారు. ఈ మరణాలు పైన జాతీయ మానవ హక్కుల కమిషన్. జాతీయ ఎస్సీ. ఎస్టీ. మహిళ కమిషన్ లు తక్షణమే తెలంగాణ లోని అన్ని గురుకులాల్లో సందర్శించి విచారణ చేయాలని దళిత విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేసారు.సినీ హీరో అల్లు అర్జున్ సంధ్య థియేటర్ ఘటన ను తరుచూ ప్రస్తావన చేసి ప్రజల దృష్టి మలచ్చడానికి సీఎం రేవంత్ రెడ్డి. మంత్రులు నాటకాలు ఆడుతున్నారని ఆరోపణలు చేసారు. కనీసం మృతురాలి కుటుంబం సభ్యులను కానీ ఆసుపత్రి లో మృత్యువుతో పోరాడుతున్న బాలుడు శ్రీ తేజ ను పరామర్శించని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో మొసలు కన్నీరు కారుస్తున్నారని విమర్శ చేసారు. ఈ కార్యక్రమం లో నేతకాని మహర్ కుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు గవ్వల. శ్రీకాంత్. దీతీశి పార్టీ రాష్ట్ర నాయకులు రాంవీ చదర్. నగర నాయకులు మద్దెల ప్రవీణ్ కుమార్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్



తూనికలు కొలతశాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ డిఎస్ చౌహాన్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 24,ప్రభాతవార్త:** వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహనా కల్పించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి ఎస్ చౌహాన్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24 న అమలులోకి వచ్చిందని అలాగే వినియోగుదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి వినియోగదారుల ఫోరమ్స్ చక్కగా పనిచేస్తున్నాయని అన్నారు. డిజిటల్ విధానం, వర్చువల్ విచారణాల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం అందేలా సంఘాలు పనిచేయాలని సూచించారు. వినియోగదారులు ఆహర పదార్థాలు, నగలు, ఇతర ఏ వస్తువైన కొనుగోలు చేసేటప్పుడు ధర, నాణ్యతా ప్రమాణాలు తెలుసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే సత్వరమే వినయోగదారుల ఫోరమ్ లో అర్జీ దాఖలు చేసి న్యాయ పరంగా నష్ట పరిహారం పొందాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల హక్కులు, చట్టాలపై అన్ని వినియోగదారుల సంఘాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయని అలాగే ప్రజలతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులలో కూడ వినియోగదారుల చట్టాలపై చైతన్యం కల్పించాలని అన్నారు. ముఖ్యాంగా ఆహర తనిఖీలలో అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టలని అన్నారు. వినియోగదారులు ఎక్కడకూడా నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని నకిలీ వస్తువుల మోసాల నుండి బయటపాడాలంటే వినియోగదారులలో చైతన్యం అవసరమని అన్నారు..అనంతరం వినియోగదారుల చట్టాలపై ఉపన్యాసం ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందచేసి అభినందించారు. అంతకు ముందు తునికల కొలతల శాఖ ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువుల స్టాల్ లను సందర్శించి అధికారులకు దిశానిర్దేశ్యం చేసారు. ఈ సమావేశంలో డిసిఎస్ఓ రమేష్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అరుణ్ సాయి, తునికాల కొలతల అధికారి శివానంద్, ఆరోరా కళాశాల ప్రొఫెసర్ అర్జున్ రావు, వివిధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్, కిసాన్ దివస్ సెలబ్రేషన్స్..



క్రిస్మస్, కిసావ్ దివస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

**జీడిమెట్ల, డిసెంబర్ 24, ప్రభాతవార్త** టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో క్రిస్మస్, కిసావ్ దివస్ సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. టివిఆర్ మోడల్ స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యా నికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్ స్కూల్స్‌లలో టివిఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా సత్యవాణి విద్యానికేతన్‌లో కార్నివాల్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి. కోటి రెడ్డి, ఫాదర్ ప్రభాకర్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. రకరకాల స్నాక్స్ ఇంటి వంటతో సమానమైన ఆహార పదార్థాలను స్కూల్లోనే తయారు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ కోటిరెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

### హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

**దుండిగల్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** ఓ యువకుడి హత్య కేసులో ఇద్దరు నిందితులను దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, రాయిలపూర్‌కు చెందిన మాదాసు సందీప్‌గౌడ్(30) ఈనెల 21న దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదూర్‌పల్లి సాయినాథ్ సోసైటీలోని నిర్మానుష్య ప్రదేశంలో హత్యకు గురైయ్యాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తును చేపట్టి మృతుడి సోదరుడు సంతోష్‌గౌడ్, స్నేహితుడు శేఖర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. తన తమ్ముడితో ప్రాణహాని ఉందని బావించి తనను అడ్డుతొలగించుకోవాలకున్నాడు. దీంతో స్నేహితుడు శేఖర్ సహాయంతో సందీప్‌గౌడ్‌ను సాయినాథ్ సోసైటీ వద్దకు పిలిపించుకున్నాడు. మద్యం సేవించిన అనంతరం సంతోష్ తనతో తెచ్చుకున్న ఇనుపసుత్తితో సందీప్‌గౌడ్ తలపై మోది హత్య చేశాడు. హత్యకు పాల్పడిన సంతోష్, సహకరించిన శేఖర్ ఇద్దరు నిందితులు నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## విద్యార్థులు క్రీడలలో చురుకుగా పాల్గొనాలి

-కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్



కార్యక్రమంలో పాల్గొన్న కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్

**చార్మినార్,డిసెంబరు 24 ప్రభాతవార్త :** విద్యార్దులు చదువుతో పాటు క్రీడలలో కూడ చురుకుగా పాల్గొనాలని కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయికిరణ్ అన్నారు.కిషన్‌బాగ్‌లోని తమండో కరాటే మార్టియల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నిత్యం ఆడటం వల్ల ఎంతో ఉత్సాహంగా ఉంటామని,విద్యార్దులు చదువుతో పాటు ఆటలకు కూడ తగిన ప్రాధాన్యత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్దులకు కరాటే ట్రాక్ సూట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ మీర్జాబేగ్‌లు పాల్గొన్నారు.

### దొంగతనం కేసులో భార్యాభర్తలు అరెస్ట్

**చార్మినార్,డిసెంబరు 24 ప్రభాతవార్త :** పాతబస్తీ రంనాస్‌పురలోని ఓ ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగతనం చేసిన కేసులో కాలఫత్తర్ పోలీసులు భార్యాభర్తలిద్దరిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.నింధితుల వద్ద నుంచి దొంగతనం చేసిన పదహారు తులాల బంగారం ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం ఫలక్‌నుమా ఏసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఫలక్‌నుమా ఏసిపి ఎం.ఎ.మాజిద్,కాలాఫత్తర్ సిఐ మహ్మద్ ఆసిఫ్‌తో కలిసి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బండ్లగూడకు చెందిన భార్యాభర్తలైన జకియా సుల్తానా (46), మహ్మద్ అబ్దుల్ సలీం (47)ఈ నెల 14వ తేదీన యాకుబ్ ఖురేషీ ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న పదహారు తులాల బంగారం ఆభరణాలను దొంగలించి పరారీ అయ్యారు.ఇంటి యజమాని ఖురేషీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు.కాగా భార్యాభర్త లిద్దరూ మంగళవారం పాతబస్తీ చందూలాల్‌బారాదరిలో అనుమానస్పదంగా సంచరిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.నింధితులైన జకియా సుల్తానా,మహ్మద్ అబ్దుల్ సలీంలు వద్ద నుంచి పదహారు తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కాగా పాత నేరస్థులైన వీరిద్దరిపై భవానీ నగర్, మాదన్నపేట్,సంతోష్‌నగర్,కామాటిపుర పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని ఏసిపి ఎం.ఎ.మాజిద్ వెల్లడించారు.ఈ కేసును కాలాఫత్తర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నార్సింగిని ఆదర్శ మున్సిపల్‌గా మార్చాం : చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్

- రూ.21.41.కోట్ల పనులకు కౌన్సిల్ ఆమోదం



నార్సింగి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న చైర్ పర్సన్ నాగపూర్ణ, వైస్ ఛైర్మన్ విజయ్‌బాబు, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డిలు.

**నార్సింగి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీని రంగారెడ్డి జిల్లాలోనే ఆదర్శ మున్సిపల్‌గా మార్చామని చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ నాగపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు గాను కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సభ్యులంతా కలిసి రూ.21.41.కోట్ల పనులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీలో భూగర్భ డ్రైనేజీ, మంచి నీరు, వీధిదీపాలు, సీసీ రోడ్ల సమల్యలను 90.శాతం వరకు తీర్చడం జరిగిందన్నారు. పాలకవర్గ సభ్యులందరి సహకారంతో అన్ని డివిజన్లలో సమానంగా అభివృద్ధి పనులు చేశామని, అభివృద్ధి విషయంలో కుల,మత,పార్టీలకు అతీతంగా వ్యవహరించామన్నారు. తోటి కౌన్సిలర్లు, అధికారుల బృందం అంతా కలిసి అభివృద్ధిని పరుగులు పెట్టించామని నాగపూర్ణ వివరించారు. ప్రజలకు ఏది అవసరమో అది పూర్తి చేశామన్నారు. ఎన్నికల వేళ నార్సింగి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపించామని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ గోపాల విజయ్‌బాబు, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు కె.ఉషారాణి, అరుణజ్యోతి, లక్ష్మీ ప్రవళిక కిరణ్, గోపాల సునీత గణేష్, అమరేందర్‌రెడ్డి, యాదమ్మ,శివారెడ్డి,లంకల పద్మ, పత్తి శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ప్రజలంతా చెత్తను ఆటోల్లోనే వేయాలి : కమిషనర్



బండ్లగూడ కార్పొరేషన్‌లో ప్రజలకు చెత్త డబ్బాలు పంపిణీ చేస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర

**నార్సింగి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలంతా విధిగా తమ ఇళ్లలో వెలువడే చెత్తను ఆటోలలోనే వేయాలని కమీషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 13,14,15.డివిజన్ల పరిధుల్లో శానిటేషన్ సిబ్బందితో కలిసి కమీషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు తడి,పొడి చెత్తలను వేసేందుకు వీలుగా రెండెసి టబ్బులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలోనే తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోల్లో వేయాలని సూచించారు. ఇళ్లు, ఇంటి పరిసరాలలో చెత్త, నీరు నిలువ ఉండకుండా ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. ఎక్కడ చెత్త,నీరు నిలువ ఉంటుందో అక్కడ అంటు వ్యాధులను వ్యాపింపచేసే దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సర్వేను కూడా కమీషనర్ శరత్‌చంద్ర పరిశీలించారు. లబ్దిదారులను ఇంటింటికి తిరిగి గుర్తించడం జరుగుతుందని, అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా మావంతు కృషి చేస్తున్నామని కమీషనర్ శరత్‌చంద్ర వివరించారు. ఈ కార్యమ్రకంలో శానిటరీ జవాన్లు రామాంజనేయులు, సుభాష్, మల్లేష్, రాము, వార్డు ఆఫీసర్లు శంకరయ్య, కిష్టయ్య, బిల్ కలెక్టర్లు జహంగీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**సైఫాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** తమ డిమాండ్ల సాధన కోసం గత 14 రోజులుగా నిరవధిక నిరసన కార్య క్రమం నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు చైతన్య మహిళా సంఘం మద్దతు ప్రకటిం చింది. తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరవధికంగా నిరసన కార్యక్ర మాలు చేపడుతున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవ డం అన్యాయమని సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కో-కన్వీనర్లు రాధ, శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. గడిచి న అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యోగులు ఆందోళనా కార్యక్రమాలను నిర్వహిస్తుంటే ఆనాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారని, పదవిలోకి వచ్చి ఏడాది గడిచిందని, తక్షణమే వారి డిమాండ్లను అమలు చేయాలని వారు ఒక ప్రకట నలో పేర్కొన్నారు.

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి



బస్తీలలో పర్యటిస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలి పురం, న్యూ దుర్గా నగర్,బాబుల్‌రెడ్డి నగర్ బస్తీలలో రాజేంద్ర నగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు.బస్తీలలో కొత్తగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్, సిసి రోడ్ల పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.దుర్గానగర్‌లోని నాలాపై స్లాబు పనుల కోసం సంబంధిత ప్రాజెక్టు అధికారులతో కలిసి మాట్లాడటం జరిగిందని,బాబుల్ రెడ్డి నగర్‌లో రైన్ వాటర్ డ్రైనేజీ లైను అవసరం ఉన్న చోట పొడిగించి కొత్త రహదారిని వేసి పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జివాచ్‌ఎంసి ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ భాను,వాటర్ వర్క్స్ మేనేజర్ ఖాదర్,నాయకులు కృష్ణ ఎల్వీ రెడ్డి,జంగారెడ్డి, వెంకట రమణ, గుప్తా,మన్మోహన్ రెడ్డి,తలారి చిన్న,శ్రీ కాంత్ రెడ్డి, పాండు యాదవ్,కృష్ణా యాదవ్,రమేష్ రెడ్డి, శంకర్, గోపాల్ నాయక్,మధుసూధన్,శేఖర్‌లు పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర

- న్యాయవాది పాదూరి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 24,ప్రభాతవార్త:** అల్లు అర్జున్ కేసు విషయంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారని హీరో అల్లు అర్జున్ వెను ఓ మహా శక్తి ఉందని వ్యాఖ్యానించారు. అల్లు అర్జున్ అరెస్ట్‌ను కొందరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని పుష్ప సినిమాలో చేసినట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను కుప్ప కూల్చాలని చూస్తున్నట్లు తెలిపారు. ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు తాము అనుకున్న పనిని చేయాలనుకుంటున్నాయన్నారు. అల్లు అరవింద్ ఫ్యామిలీని కాపాడటానికి ప్రతిపక్షాలు ఉన్నాయని.. పక్క రాష్ట్రాల నుంచి సైతం అల్లు అర్జున్‌కు మద్దతిస్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ, బాధిత కుటుంబానికి అండగా నిలబడాల్సింది తెలంగాణ సమాజమేనని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరికి అండగా నిలిచిన వారే నిజమైన తెలంగాణ వాదులు అని పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీ పక్షాన నిలబడిన వారు తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతారంటూ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### మాజీ కేంద్రమంత్రి మల్లిఖార్జున్‌కు కాంగ్రెస్ నేతల నివాళి



మాజీ కేంద్రమంత్రి మల్లిఖార్జున్‌గౌడ్ సమాదివద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పిస్తున్న జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త** దేశ రాజకీయాలలో తనదైన పాత్ర పోషించి ప్రజా సేవలో అందరికీ ఆదర్శంగా నిలిచిన స్వర్గీయ డాక్టర్ మల్లిఖార్జున్ చిరస్మరణీయులని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. మాజీ కేంద్రమంత్రి,ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పీసీసీ అధ్యక్షులు, స్వర్గీయ డాక్టర్ మల్లిఖార్జున్ గౌడ్ 21 వ వర్థంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్లలోని ఆయన సమాది వద్ద శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వర్గీయ మల్లిఖార్జున్ గౌడ్ సమాది వద్ద పుష్పగుచ్చాలను సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. 1969లో తొలి తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధన కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు మల్లిఖార్జున్ గౌడ్, దేశస్థాయిలో గర్వించదగిన నాయకుడిగా ఎదిగి కేంద్రమంత్రిగా పనిచేసి ప్రజలకు ఎన్నో సేవలు చేశారన్నారు. వారి ఆశయసాధనలో భాగంగానే వారి స్ఫూర్తితో తనవంతు ప్రజాసేవ చేస్తున్నట్లు జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, శ్రీకృష్ణయూత్ అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు, జగదీశ్వర్‌గౌడ్ యువసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

### శాంతినగర్‌లో ఘనంగా 23వ అయ్యప్ప మహా పడిపూజ



స్వామికి హారతి ఇస్తున్న గురుస్వాములు

**తార్నాక, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** శాంతినగర్‌లో గురుస్వామి ఈశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం 23వ అయ్యప్ప పడి పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామికి పాలు, పెరుగు, తేనె వంటి 18 రకాలైన పదార్థాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, హారతి వంటి పూజా కార్యక్రమాలను భక్తితో ఆచరించారు. అయ్యప్ప గీతాలు, భజనలతో మాలధారులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. స్వామియే శరణం అయ్యప్ప అనే నామ స్మరణతో శాంతినగర్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రమేష్, సాయి, ప్రమోద్, రవి, నర్సింహా, రాజు, ఎల్ఎల్‌బీ శ్రీనివాస్ గౌడ్, శ్రీను, నరేందర్ మహేష్‌తో పాటు వందలాధి మంది భక్తులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నిరసన ర్యాలీకి తరలివెళ్లిన లష్కర్ నేతలు

**తార్నాక, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన కామెంట్లను వ్యతిరేకిస్తూ నగరంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన ర్యాలీకి పలువురు తరలివెళ్లారు. సికింద్రాబాద్ నియోజక వర్గం ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్, కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. లాలాపేట్, శాంతినగర్ నుంచి వెళ్లిన వారిలో నాయకులు అనిరుద్, విషాల్, సుజన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### ఫిల్మ్ ఇండస్ట్రీ ఎపికి తరలివెళ్లాలి : డిజాక్ చైర్మన్ ప్రొ.గాలి



మాట్లాడుతున్న ప్రొ.గాలివినోద్‌కుమార్ సినీ ప్రముఖులు

**తార్నాక, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ వారిని అన్యాయం చేస్తున్న ఫిల్మ్ ఇండస్ట్రీ ఏపీకి తరలివెళ్లాలని డి...జాక్ చైర్మన్ ప్రొ.గాలివినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన తెలుగు ఫిల్మ్ డైరెక్టర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డా. కస్తూరి శ్రీనివాస్, మ్యూజిషియన్ యూనియన్ అధ్యక్షులు రమణ ఒటెటి, డా.భద్ర,డైరెక్టర్ విష్ణువర్ధన్‌తో తార్నాకలో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 11 ఏండ్లు గడిచినా ఇక్కడే పరాన్న జీవుల్లా తిష్టవేసి ఇక్కడి కవులు, కళాకారులు,నిర్మాతలు,హీరో, హీరోయిన్లు, కార్మికుల అవకాశాలను దోపిడి చేస్తున్న ఆంధ్రా సినిమా ఇండస్ట్రీ వారు కొమన్ కాపిటల్ పీరియడ్ అయిపోయినా ఇక్కడే ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ఏపీ సీఎం,డిప్యూటీ సీఎం రమ్మని పిలిచినా ఎందుకు వెళ్లడంలేదన్నారు. పుష్పా సినియా ప్రిమీయర్ షోలో అల్లు అర్జున్ ఓవర్ యాక్షన్ కారణంగా బలి అయిపోయిన రేవతి కుటుంబానికి న్యాయం కోసం ఓ.యూ విద్యార్థులు ఆ హీరో ఇంటిపై దాడి చేశారని దానిని తాము పూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. తెలం గాణ వారికి ఇండస్ట్రీలో అవకాశాలు ఇవ్వకుంటే తాము సహిం చబోమన్నారు.



చిక్కడపల్లిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని మంగళవారం శాత వాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించారు. కేంద్రంలో తనిఖీ చేసి పరీక్ష నిర్వహణ సమయంలో విద్యార్థులు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయని అడిగి తెలుసుకు న్నారు. పరీక్షల నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రిన్సిపాల్ విజయగిరి క్షపతి శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు



ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజుగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సొంత గృహం ఉండాలనే కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇండ్లను అందివ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లును కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. నల్లవల్లి గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, శివ, ఆశయ్య, శ్రీశైలం, హరిబాబు, మన్నె రాజు, యాదాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

**-టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు**



లమాట్లాడుతున్న బండారు శ్రీకాంత్‌రావు

**గజ్వేల్, డిసెంబరు 24 (ప్రభాతవార్త):** పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో బిజెపి నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని అన్నారు. బిజెపి రోజురోజుకు పతనమవుతుందని, ప్రజలలో బిజెపికి ఆదరణ తగ్గిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారని, బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భానుప్రకాష్‌రావు, వెంకట్రాంరెడ్డి, క్యాసారం బాబా, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన**

## కేంద్ర హోంశాఖ మంత్రిపై చర్యలు తీసుకోవాలి



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై పార్లమెంటులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి డిమాండ్ చేశారు. పార్ల మెంట్‌లో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని పాత బస్టాండు అంబేద్కర్ విగ్ర హం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. అనంతరం అమిత్ షాపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యాలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. అమిత్ షా వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు దరిపల్లి చంద్రం, ఎం.డి.ఇమామ్(అత్తు), జి.శ్రీనివాస్, సాకి అనంద్;పూజల గోపికృష్ణ, బొమ్మల యాదగిరి, మంద పాండు ముద్దం లక్ష్మీ, గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 24, ప్రభాతవార్త :**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ఎరువుల, విత్తన దుకాణాలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి రాధిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు యాసంగి సాగులో నాణ్యమైన విత్తనాలు అందించేలా డీలర్లు సహకరించాలన్నారు. ఎరువులు సరిపడేలా అందుబాటులో ఉంచుకోవాలని ఎలాంటి కృత్రిమ కొరతను సృష్టించొద్దన్నారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి రాధిక

# పార్కు కట్టి మా ప్రాణాలు తీస్తారా

**మంత్రి పొన్నం ప్రభాకర్ మమ్మల్ని ఆదుకోవాలి**

**చౌటపల్లి సమావేశంలో ఇండస్ట్రిల్ బాధితుల వేడుకోలు**



భూములు లాక్కోవద్దని ప్రాదేయ పడుతున్న రైతులు

**అక్కన్నపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త**

తమకు సంబంధించిన భూములు ఇండస్ట్రియల్ పార్కుకు ఇవ్వలేదని..పార్కు కట్టి మా భూములు లాక్కుని అధికారులు మా ప్రాణాలు తీస్తారా అని మండిపడ్డారు చౌటపల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో భూములు కోల్పోతున్న బాధితులు. మంగళవారం రోజున మండలంలోని చౌటపల్లిలో బాధితులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తమ గ్రామ శివారులో 312 సర్వే నెంబర్‌లో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిలు స్థల పరిశీలన చేసి తోటపల్లి, జనగామ, చౌటపల్లి గ్రామాలలో మొత్తం 128 ఎకరాల భూమిని సేకరించాలని ఆదేశించారనీ, అయితే భూమి సర్వేకు వచ్చిన అధికారులను తాము అడ్డుకున్నామని కాని అదే గ్రామానికి చెందిన కొంత మంది కాంగ్రెస్ నాయకులు అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అందరూ ఒప్పుకున్నారని నమ్మించి వారి ఇండ్లలో కూర్చుని వారు చెప్పినట్లే సర్వేలో రాసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ సర్వేలో కబ్జాకు ఉన్నది ఒకరైతే మరొకరి పేర్లు రాసుకోవడంపై మండిపడ్డారు. గతంలో ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను తిరిగి కాంగ్రెస్ నాయకులే లాక్కోవాలని చూడడం బాధగా ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని తమ భూములు పోకుండా కాపాడాలని లేని పక్షంలో తమకు చావు తప్ప వేరే మార్గం లేదని స్పష్టం చేశారు. సమావేశంలో ఇండస్ట్రియల్ పార్క్‌లో భూములు కోల్పోతున్న బాధితులు కొలువూరి వెంకటయ్య, సుద్దాల రాజమౌళి, మాశం రాజేందర్, బింగి కనుకయ్య, వైనాల శ్రీను, గాదర్ల నాగభూషన్, సుద్దాల సుమంత్, కామాద్రి ఎల్లవ్వ, సూరవ్వ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటా వార్పు



కలెక్టర్‌లో వినతి పత్రం అందజేస్తున్న టపిటిఎఫ్ నాయకులు

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 24, ప్రభాతవార్త :**

సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్లను పరి ష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 15వ రోజుకు చేరుకుంది. సమ్మెలోభాగంగా రోడ్డుపై వంటావార్పు చేసి సహపంక్తి భోజనలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలుచేయాలన్నారు. సమగ్రశిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మూల్యం చెల్లించక తప్పదన్నారు. కార్యక్రమంలో సీపీఎస్ సంఘం నాయకులు దేవరాజ్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి నవీన్, నాయకులు సురేందర్, కృష్ణవేణి, కరుణకార్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేత**

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అద నపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర కార్య దర్శి రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 15 రోజులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే స్పందించి క్రమబద్ధీకరణచేసి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేవరకు టిపిటిఎఫ్ అండగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజు, ఉపాధ్యక్షులు అజీజ్,ప్రభాకర్, కార్యదర్శి శ్రీనివాస్, కనకయ్య, ఎస్ఎస్ఎ ఉద్యోగుల సంఘం నాయ కులు బాలకిషన్, నవీన్, కృష్ణవేణి, పద్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న టిపిటిఎఫ్ నాయకులు

## సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**టిపిటిఎఫ్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 24(ప్రభాతవార్త):** సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలను పరిష్కరించి, వారు చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మరియు సమగ్ర శిక్ష సిబ్బంది మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఏవో పరమేశ్వరంకు వినతి పత్రాన్ని అందజేశారు,అనంతరం రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు వై అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ 23 ఏండ్లుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బందికి కనీస వేతనం చట్టం అమలుజేసి, వారి సేవలను క్రమబద్ధీకరించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ నెల 26 నాడు ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాలో జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సంజీవయ్య, కంరొద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసా చారి, పుండరీకం, జనార్దన్, గోపాల్, సంతోష్ కుమార్, శివశంకర్, నర్సింలు, మల్లేశం, ప్రకాష్, సుభాష్ రావ్, శేషాద్రి, అనిల్ చారీ, మీరాబాయి, కవిత, సంగీత, స్వాతి, సురేఖ,మహ్మదీ బేగం, ప్రణీత, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

**నర్సాపూర్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్‌ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఫార్మా షూటికల్ ఇంజ నీరింగ్ అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా బివిఆర్‌ఐటి కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్య క్రమానికి జపాన్ దేశానికి చెందిన కుమాంటో యూఈ సదస్సు కార్యక్రమంలో 6 ఫీనరీ ఈప్కర్‌లు, నలుగురు కీలక ప్రసంగకర్తలు పాల్గొన్నారని తెలిపారు. ఈ మేరకు జాపాన్, థాయిలాండ్, నేపాల్,బెంగుళూర్ వంటి ప్రముఖ సంస్థల నుండివచ్చిన ప్రముఖులు వారి విలువైన అభిప్రాయాలను పంచు కోవడం జరిగిందన్నారు.ప్రముఖ ప్రసంగ కర్తలు ప్రొఫెసర్ డాక్టర్ తాకాషి వాటానాభి, మరియు సాగా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యూకిమో నగానో, డాక్టర్ రచన త్రిపాఠి అంతర్జాతీయ సహకారం ఆవిష్కరణ మరనియు యువ పరిశోధకుల పాత్ర పై అభిప్రాయాలను పంచుకున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజర్ బాపిరాజు, అసిస్టెంట్ మేనేజర్ అశోక్‌రెడ్డి, ఏవో సురేష్, ఇతర హెచ్‌వోడిలు సదస్సులో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



కేక్ కట్ చేసి క్రిస్టమస్ జరుపుకుంటున్న దృశ్యం

## ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

**మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి జేమ్లా నాయక్**

**నర్సాపూర్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి జేమ్లా నాయక్ అన్నారు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లో క్రిస్టమస్ ఫీస్ట్ వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. క్రిస్టమస్ పండగ సందర్భంగా పెద్ద కేక్ కట్‌చేసి క్రిస్టమస్ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి జేమ్లా నాయక్, మండల తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు అత్యంత ప్రీతికరమైన పర్వదినం క్రిస్టమస్ పండగ అని అన్నారు. ఈ క్రిస్టమస్ రోజున ఏసుక్రీస్తు ను ప్రార్థించి ఆయన బోధనలను ఆచరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నర్సా పూర్ క్రైస్తవులు ముందస్తుగా ఈ క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారందరికీ క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదరులు క్రిస్టమస్ పండుగను ప్రశాంతంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సిద్ధిరాంరెడ్డి, నర్సాపూర్ క్రిస్టియన్స్ కమిటీ సభ్యులు, సాగర్, కిరణ్, జానీ,ఫాస్టర్స్ దేవదాస్, తిమోతి, లక్ష్మణ్, మోషే, అమోసు, భూషణం, 8 మండలాల ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**నర్సాపూర్, డిసెంబరు 24, ప్రభాతవార్త :**

పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా బాధితులకు సిఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన చెక్కులు అందజేయడం జరిగింది. నర్సాపూర్ నియోజకవర్గంలోని కౌడిపల్లి మండ లానికి చెందిన పలువురి బాధితులకు 1,12,500 రూపాయల విలువగల చెక్కులు మంజూరు కాగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షులు మల్లేషం,నాయకులు ఉదయ్‌కుమార్, హరీష్‌వర్ధన్, కుమ్మరి సురేందర్ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి**



జిల్లా రెవిన్యూ అధికారికి మెమోరాండం అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

**కొల్చారం, డిసెంబరు 24 ప్రభాతవార్త:**

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 20 రోజులుగా ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి తన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్ల పరి ష్కారం కోసం వారు చేస్తున్న సమ్మెకు టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతను ప్రకటిస్తుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యాశాఖలో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్‌పీలను, ఎంఐఎస్‌లను, కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ కేజీబీవీ లలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వారికి రెన్యూ వల్ పద్ధతిని తొలగించి రెగ్యులర్ పద్ధతిలో నియా మకం చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య మాట్లాడుతూ సమాజంలో దళిత, గిరిజన, బహుజన, పేద విద్యార్థుల కొరకు గతంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేజీబీవి పాఠశాల ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను కాంగ్రెసు ప్రభుత్వం పరి ష్కరించి పేద విద్యార్థులు రాబోయే పరీక్షలలో నష్ట పోకుండా చూడాలని కోరారు. వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 26వ తేదీన నాడు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరా లాల్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సురేందర్, ఇందుమతి, నాయకులు నారాయణ్ గౌడ్, శివకుమార్, సమగ్ర శిక్షా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే వాసవీ క్లబ్ లక్ష్యం

**క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్**

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** సిద్దిపేట వాసవీక్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన 5 గురు ఆర్య వైశ్యులకు జీవనోపాధి నిమిత్తం చిరు వ్యాపారం చేసుకోవడానికి ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున రూ.1.25,000 వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకోవ డానికి సరస్వతి పథకం కింద టెక్స్‌బుక్స్, ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందన్నారు. స్వయం ఉపాధి కింద వడ్డీలేని రుణాలను అందిం చడం జరుగుతుందని అందులో భాగంగానే ఐదుగురు పేద వారికి చెక్కుల అందించడం జరిగిందన్నారు. వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా ఈ యేడు సుమారు వెయ్యి కుట్టు మిషన్లు అందించినట్లు వివరించారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వివిధ క్లబ్బుల ద్వారా ప్రతి యేటా 50 కోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు చేకిలం రవి, యూత్ క్లబ్ అధ్యక్షులు అరవపెల్లి హరికిరణ్, ప్రధాన కార్యదర్శులు తోట విశ్వం, బుక్క శివ, కోశాధికారి ఇల్లందుల నాగేందర్, పిఆర్ఓ సోమ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొమురవెల్లి, డిసెంబరు 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రసూలా బాద్‌కు చెందిన బండి సుజాత గుండెపోటుతో మృతిచెందగా మాజీ సర్పంచ్ స్వామిగౌడ్ విషయాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసు కెళ్లారు. దీంతో ఆయన ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. స్థానిక నాయ కుల ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. అలాగే బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి తన వంతుగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.అలాగే మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ తన వంతుగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.

## శాస్త్రీయ విధానంతో వ్యవసాయం చేయాలి : ఏవో

**అక్కన్నపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త :** రైతుల శాస్త్రీయ విధానంతో వ్యవసాయం చేయాలని మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా అన్నారు. మంగళవారం మండలంలోని కుందనవానిపల్లి, చౌటకుంటతండా, పంతుల్‌తండాలలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో ప్రొఫె సర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలతో కలసి వరి,ప్రొద్దుతిరుగుడు,మొక్కజొన్న సాగుచేస్తున్న రైతుల పంట పొలాలలను పరిశీలించారు. రైతులు పంట సాగు చేసే సమయంలో వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుంటే అధిక లాభాలు పొందవచ్చన్నారు. ప్రస్తుతం పంటలలో వచ్చే వ్యాధుల నివారణకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు,పిచికారి చేసే మందులను గురించి అవగాహన కల్పించారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

**కొల్చారం, డిసెంబరు 24 ప్రభాతవార్త:** యాసంగి సీజన్‌లో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని కొల్చారం మండల వ్యవసాయ అధికారిణి శ్వేతా కుమారి అన్నారు. మంగళవారం కొల్చారం మండలంలోని పొత్తంశెట్టిపల్లి, రంగంపేట, దుంపలకుంట్ల గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారిణి శ్వేతా కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని ఫర్టిలైజర్ దుకాణాల యజమానులకు సూచించారు.

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

**గజ్వేల్, డిసెంబరు 24 (ప్రభాతవార్త):** ప్రజాపాలనపై కాంగ్రెస్ ప్రభు త్వం దృష్టిసారించాలని బిఆర్ఎస్‌పార్టీ నాయకుడు ఎన్‌సి.సంతోష్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని, గత సంవత్సర కాలం నుండి రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న సినీ పరిశ్రమను టార్గెట్ చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతు న్నారని ఎద్దేవచేశారు. మొన్న సమంత, నిన్న నాగార్జున, తర్వాత మోహన్ బాబు, ప్రస్తుతం అల్లు అర్జున్‌పై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తూ రాష్ట్రంలో సినీ పరిశ్రమను లేకుండా చేయాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం లో సంవత్సర కాలం నుండి 50 మంది గురుకుల పాఠశాలల విద్యార్థులు వివిధ కారణాల వల్ల మరణిస్తే కనీసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించలేదన్నారు. 500 మంద రైతులు, సుమారు 80 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రేవంత్‌రెడ్డి మాట్లాడడానికి సమయం లేదా అని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ప్రజల దృష్టి మళ్ళించడానికే పాలన కొనసాగిస్తున్నారన్నారు. దేవాలయంలా భావించే అసెంబ్లీలో కోర్టు పరిధిలో ఉన్న అల్లు అర్జున్ అంశాన్ని 20 నిమిషాల పాటు అసెంబ్లీలో చర్చించడం డైవర్షన్ పాలిటిక్స్‌నే సూచిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా పరిపాలనపై దృష్టి సారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

**-బిఆర్ఎస్‌వి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి నవాజ్**

**గజ్వేల్, డిసెంబరు 24 (ప్రభాతవార్త):** గురుకుల పాఠశాలల్లో విద్యా ర్థులు విషాహారం, పాముకాటు వల్ల ప్రాణాలు కోల్పోతున్నా రేవంత్‌రెడ్డికి చీమకుట్టినట్లయినా లేదని బిఆర్ఎస్‌వి మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి నవాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురుకులాల్లో ఉన్న విద్యార్థులు భయం భయం తో కాలం వెళ్లదీస్తున్నారని, ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని, గురుకుల పాఠశాలలపై ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 57 మంది విద్యార్థులు మరణించారని, కొంత మంది ఆసుపత్రిలో చేరారని, ప్రభుత్వం గురుకుల పాఠశాలలను పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. కెసిఆర్ ఆనవాళ్లను తుడిపేస్తానంటూ అనడం కాదని, దేశానికే ఆదర్శంగా నిలిచిన గురుకుల వ్యవస్థను నాశనం చేస్తూ ప్రతిపక్ష నాయకులను విమర్శించడం ఏమిటన్నారు. గురుకుల విద్య కోసం ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే బిఆర్ఎస్‌వి తరపున రాష్ట్రం మొత్తం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**గజ్వేల్, డిసెంబరు 24 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఆర్అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో 48 మంది దివ్యాంగులకు జీవోదయ సోషల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ లుక్ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరు కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ లుక్ మాట్లాడుతూ అంగ వైకల్యంతో పుట్టిన చిన్న పిల్లలకు మా సంస్థ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని, ఇప్పటివరకు పదిమందికిపైగా ఆపరేషన్ చేయించామన్నారు. ఎవరైనా అంగవైకల్యంతో పుట్టినట్లయితే మా సంస్థకు తెలియపరిస్తే ఉచి తంగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. అలాగే వికలాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులు పెట్టిస్తామని, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ సైకిల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులను కించపర్చకుండా మన తోటి అన్నదమ్ములవలే సమానంగా చూడాలని, దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినోద, బాబు, దుర్గయ్య, స్వామి, నర్సింలు, వెంకటేశం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గజ్వేల్‌లో అయ్యప్ప మహా పడిపూజ

**గజ్వేల్, డిసెంబరు 24 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ బుధవారం పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో 18వ మహా పడిపూజ, మండల పూజను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మహా పడిపూజకు సంబంధించిన ఆహ్వానపత్రికను గజ్వేల్–ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం యువజన అధ్య క్షుడు ప్రేమ్‌కుమార్‌తో పాటు యువజన సంఘం సభ్యులకు అందజేశారు. ఈ మహాపడిపూజ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గాడిపల్లి బలరాం, గుండు లక్ష్మణ్, శ్రీనివాస్, గుండు మల్లేశం, గుండు చంద్రశేఖర్, హనుమాన్‌దాస్, సబ్బరి హరి, విజయ్ పాల్గొన్నారు.

## అయిల్‌ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి

**మిరుదొడ్డి, డిసెంబరు 24, ప్రభాతవార్త :** అయిల్‌ఫాం సాగు చేయడా నికి రైతులు ముందుకు రావాలని మండల వ్యవసాయ అధికారి సత్యాన్వేష్ అన్నారు. మండల పరిధిలోని మోతేలో మంగళవారం అయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిల్‌ఫాం సాగుచేయడం వల్ల అధిక లాభాలు వస్తాయన్నారు. అయిల్‌ఫాం సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తుందన్నారు. ఉద్యానవన శాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ అయిల్‌ఫాం పంటకు కోతుల, పందుల, చీడపీడల బెడద ఉండదన్నారు. అయిల్‌ఫాం పటంను అయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తు తం టన్ను అయిల్‌ఫాం ధర రూ.20 వేలు ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రోహిత్,అయిల్‌ఫెడ్ అధికారి అంజనేయులు, రైతులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేకును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

## క్రిస్మస్ కేక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌కాలనీ సండేమార్కెట్ వార్డ్ కార్యాలయం లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం చర్చిలో క్రిస్మస్ కేక్‌లను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ మంగళవారం పంపిణీ చేశారు. క్రిస్మస్ బంధువులకు ముందస్తుగా వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం అధ్యక్షుడు జాన్ వెస్లీ, పాస్టర్లు, నాయకులు అమృత్‌రావు, క్రిస్టదాస్, రమేష్, శ్యామ్, కావలి నగేష్, ఎల్వర్తి మల్లేష్, శాంతమ్మ, శివ, రాజేష్, శ్రీకాంత్,పాషా, శ్రీనివాస్, సుంకు స్వామి, రమేష్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

**వార్డ్ కార్యాలయంలో...**

భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి డివిజన్ పరిధిలోని 55 చర్చిలకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పాస్టర్లు, సంఘం బాద్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేవేందర్‌చారీ, పాటి సత్యనారాయణ, నరసింహ, అజీముద్దీన్, వెంకట్‌రెడ్డి, రాకేష్, జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి




నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పదవికి రాజీనామా చేయాలంటూ మంగళ వారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహిం చారు. పట్టణంలోని అతిథి గృహం నుంచి జాతీయ రహదారి గుండా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ అంబేద్కర్‌ను కించపర్చడం భారత దేశ ప్రజలను కించపర్చడం లాంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పదవికి అమిత్‌షా రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, జహీరాబాద్, న్యాల్‌కల్, కోహీర్, మొగుడంపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సుద్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ పవార్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె భీమయ్య, కాంగ్రెస్ నాయకులు ఎండి ఖాజామియా, ఎల్ జనార్ధన్‌రెడ్డి, అయూబ్, నసురుల్లా ఖాన్, మోహిజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



రాజారాం తండాలో ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న అధికారులు

**కంగ్టి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండలంలోని రాజారామ్ తండా, సుక్కల్‌తీర్థ్,గాజుల్‌పాడ్, నాగూర్ బి.తుర్కవడగామ్ గ్రామాల్లో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. మంగళవారం అధికారులు సర్వేనిర్వ హిస్తుండగా ఎంపీడీఓ సత్తయ్య పర్యవేక్షించారు. ప్రజాపాలనలో దరఖాస్తులు ఆధారంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఫొటో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు,గ్రామస్థులు, రామ్‌కిషన్, దేవు, విఠల్ మేస్త్రీ, జైలు పాల్గొన్నారు.

## 1104 యూనియన్ బాధ్యులకు సన్మానం



యూనియన్ బాధ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**పుల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగూర్ పవర్‌హౌస్‌లో మంగళవారం 1104 యూనియన్ కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. జెన్కో కంపెని 1104 యూనియర్ రాష్ట్ర కార్యదర్శిగా వి దుర్గా అశోక్, ఎంహెచ్ఎస్ రీజనల్ కార్యదర్శిగా ఎండి, నజీర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, జెన్కో ఉపాధ్యక్షులుగా ఎండి జహంగీర్‌లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్‌వికెఎస్ రీజినల్ నాయకులు సిహెచ్ సత్మాన్, ఎండి ఇక్బాల్ పాల్గొన్నారని జెన్‌కో అసిస్టెంట్ కార్యదర్శి (టిఆర్‌వికెస్ యూనియన్) జె శ్రీనివాస్ తెలిపారు.

## డ్రైనేజీ పనులను ప్రారంబించిన మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్, డిసెంబరు 24, ప్రభాతవార్త**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వవార్డు పరిధిలోగల శ్రీవెంకటే శ్వర కాలనీలో భూ యజమా నులు కలిసి సొంత నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనే జీని ఏర్పాటు చేయడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ గురు స్వామి దుర్గప్పగారి అశోక్‌గౌడ్ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. శ్రీవెంక టేశ్వరనగర్ కాలనీలో మురుగునీటి కాలువ లేకపోవడంతో ఒకచోట నీరు నిలుస్తు న్నాయి. దీంతో కాలనీ వాసులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ మేరకు కాలనీవాసులు పలుమార్లు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌తోపాటు పలు శాఖల అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.ఇందుకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ ఆదివారం ప్లాట్లు విక్రయించిన భూ యజమానులతో, కాలనీ వాసులు అందరూ కలిసి చర్చించడం జరిగింది. ఈ మేరకు భూమి యజమానులు అందరూ కలసి వారి సొంత డబ్బులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గురుస్వామి అశోక్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ యజమానులు గుండం కిషన్, సూరారం నరసింహులు, ప్యాక్స్ చైర్మన్ రాజుయాదవ్, వేణుగౌడ్ లను కాలనీవాసులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, కౌన్సిలర్ సునీత బాల్ రెడ్డి, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, చిన్న రమేష్ గౌడ్,బుచ్చ నాయక్,ఆంజనేయులు, అశోక్ గౌడ్, శంకర్‌నాయక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత సుప్రభాతరావు

**రామాయంపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త :** బుధవారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేస్తా మని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాతరావు అన్నారు. రామాయంపేటలోని ఆయన గృహంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 25వ తేదీ బుధవారం క్రిస్మస్ పండుగ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిఎస్‌ఐ చర్చ్, ఏడుపాయల దేవస్థానం వద్ద పలు అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపనలో పాల్గొంటున్న నేపథ్యం లో భారీ జన సమీకరణ చేసేందుకు ఏర్పాటు చేస్తు న్నామని ఆయన తెలిపారు. రామాయంపేట మం డలం నుంచి సుమారు 1000 మందిని తరలించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా పదివేల మందిని ముఖ్య మంత్రి పర్యటనకు తరలిస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలి పారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్, మినీ ట్యాంక్‌బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్,ఎక్స్‌ప్రెస్ బస్ బస్టాప్, మున్సిపల్ అభివృద్ధికి నిధుల విషయం లో ఎమ్మెల్యే రోహిత్‌రావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారని, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత రావు పి.ఎ. వెంటేశ్, మున్సిపల్ కౌన్సిలర్‌లు దేమె యాదగిరి, చిలుక గంగాధర్, సుందర్‌సింగ్, నాయ కులు వై.రమేష్‌రెడ్డి, అల్లాడి వెంకటి, చింతల స్వామి, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, మాజీ ఎంపిటిసి నాగులు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు యుగంధర్ రావు, వెంకు గారి శ్రీధర్‌రెడ్డి, దేవుని నర్సింలు, గొల్పర్తి యాదగిరి, సుంకోజు దామోదర్, బొట్ల బాబు, హనుమంతరావు, పోచమ్మల అశ్విని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్‌మస్‌కు ప్రార్ధన మందిరాలు ముస్తాబు

**ఘట్‌కేసర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ సరిధిలో క్రిస్‌మస్‌కు చర్చీలను ముస్తాబు చేశారు. బుధవారం క్రిస్‌మస్ సందర్భంగా ఘట్‌కేసర్, గాంధీనగర్, బాలాజీనగర్, ఎన్ఎఫ్‌సీనగర్, కొండా పూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, లింగాపూర్, అవుషాపూర్, అంకుశా పూర్‌కాలనీల్లో చర్చీలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మంగళ వారం అర్ధరాత్రి క్రైస్తవులు చర్చీలకు వెళ్లి ప్రార్ధణలు చేశారు. బిషప్‌లు, ఫాస్టర్లు ఏసుక్రీస్తు జీవితం, బోధనలు వినిపించారు. చర్చీల్లో క్రిస్‌మస్ ట్రీ, ఏసు జనన బొమ్మలు, నక్షత్రం ఏర్పాటు చేశారు. క్రైస్తవులు తమ ఇళ్లపై నక్షత్రపు లైట్లను ప్రదర్శించారు. ఘట్‌కేసర్ పట్టణంలో క్రిస్‌మస్ అలంకరణ వస్తువులు, నక్షత్రాలు, ఎక్స్‌మాస్‌ట్రీలు, దుస్తులు, కానుకల విక్రయాలు జరిగాయి.

## శంకర్‌పల్లి లిటిల్ స్టార్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

**శంకర్‌పల్లి, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

శంకర్‌పల్లి మున్సిపల్‌లోని లిటిల్ స్టార్ హైస్కూల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ ప్రజలకు ఛైర్‌పర్సన్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్బం గా క్రిస్మస్ ప్రపంచానికి పెద్ద పర్వదినం అని కరుణామయుని బోధనలు అందరికీ మార్గదర్శకమని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తుజననాటక అభినయ నృత్యాలు, యోసెఫ్, మేరీమాత వేషధారణలు క్రీస్తు పశువులపాక అందరినీ విశేషంగా ఆకర్షించాయి. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, కరస్పాండెంట్ సంజీత్ కుమార్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం

**మేడ్చల్, డిసెంబరు 24. ప్రభాతవార్త :** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్‌లో రైతులను ఘనంగా సన్మానించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి అత్వెల్లిలోని మహీంద్రా ట్రాక్టర్ షోరూంలో ట్రాక్టర్ యజమానులు, రైతులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రైతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాంచందర్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి రాక

**కొడంగల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు రానున్నారు. రాష్ట్రంలో లగచర్ల ఘటనలో నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి నాంపల్లి ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరీ చేసిన విషయం విధితమే.అయితే కోర్టు ఆదేశాల మేరకు ప్రతి బుధవారం బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాల్సి ఉంది.ఈ నేపథయంలో బుధవారం ఉదయం 11 గంటలకు నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ రానున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.అక్కడి నుంచి కొడంగల్ వచ్చి కార్యకర్తలను కలుస్తారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## రైతు దినోత్సవ వేడుకలు

**మేడ్చల్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్‌లో రైతులను ఘనంగా సన్మానించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి అత్వెల్లిలోని మహీంద్రా ట్రాక్టర్ షోరూంలో ట్రాక్టర్ యజమానులు, రైతులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రైతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాంచందర్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు అండగా ఉంటాం

**యాచారం, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

యాచారం మండలపరిధిలోని చింతపట్ల గ్రామంలో మన ఊరు మన బడి ఆధ్వర్యంలో వికలాంగులకు స్వర్గీయ దాదేమియా జ్ఞాపకార్థం వారి కుటుంబం ఆర్థిక సహకారంతో గ్రామంలో 60మంది వికలాంగులకు ఉచిత బస్సు పాసులను ఇబ్రాహీం, సాబేర్ మంగళవారం అందజేశారు. మన ఊరు మన బడి స్థాపకులు రాష్ట వ్యాయామ ఉపాధ్యాయులసంఘం ప్రధానకార్యదర్శి మహ్మద్ సాబేర్ ఈసందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో వికలాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని, వికలాంగుల కుటుంబాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. గతంలో కూడా వికలాంగుల కుటుంబాలకు చెందిన ఇంటర్ చదివే విద్యార్థులకు తమ సొంతడబ్బులతో రెండుసంవత్సరాలు ఉచిత బస్సు పాసులు ఇవ్వడం జరిగిందని, కొందరికి ప్రభుత్వ ఫించను, కొందరికి సంస్థల సహకారంతో కుట్టుమిషన్లు, సైకిల్‌లు ఇప్పించడం జరిగిందని తెలి పారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఇబ్రాహీం మాట్లాడుతూ, ప్రభుత్వ పరంగా కూడా వికలాంగ సోదరులకు అండగా ఉండి, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ కార్యక్రమాల్లో గ్రామంలోని దివ్యాంగ సోదరులకు అధికప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈసందర్భంగా దివ్యాంగులు గ్రామ అధ్యక్షులు శ్రీశైలం, మిగతా దివ్యాంగ సోదరులు స్వర్గీయ మహ్మద్ దాదేమియ కుటుంబానికి ధన్యవాదములు తెలిపారు. ఈరోజు కార్యక్రమంలో హైదరాబాద్ డిపో 2 అధికారి శివరాజ్ గౌడ్, మహ్మద్ ఇబ్రహీం, మహ్మద్ సాబేర్, వికలాంగుల గ్రామ అధ్యక్షులు గొరిగే శ్రీశైలం, పెండ్యాల చంద్రయ్య, శ్రీను, నరసింహ, రజ్వీ, అజయ్, వెంకటయ్య, రమేష్, నరేష్, నిరంజన్, జైపాల్, కలిం, గ్రామస్థులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకవెళ్తా

### టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 24, ప్రభాతవార్త**

జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్తానని, పరిష్కరించటానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ధర్నాలు,సమ్మెలు వద్దని ప్రభుత్వం స్పందిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగ 15వ రోజున బిక్షాటన కార్యక్రమం చేస్తుండగ కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన ఆగి జిల్లా సమగ్ర ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతిపత్రాన్ని వజ్రేశ్‌యాదవ్‌కు అందజేశారు. మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తానని, రాష్ట్ర వ్యాప్తంగ చేస్తున్నందున మీ నుంచి ప్రతినిధులు కొందరు వస్తే ప్రభుత్వ, సిఎం దృష్టికి తీసువెళ్లటం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు, ఉద్యోగులకు నష్టం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యలను పరిష్కరించుకుంటూ వస్తుందని, మీ సమస్యలను కూడ సిఎం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కారం జరిగేలా చూస్తానని తోటకూర వజ్రేశ్‌యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, పలువురు కాంగ్రెస్ నాయకులు కూడ పాల్గొన్నారు.

# క్రైస్తవుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**కొడంగల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

ప్రేమతత్వానికి ఏసుక్రీస్తు ప్రతిరూపంగా నిలు స్తారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రిష్టియన్‌ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని వికారాబాద్ జిల్లాగ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్ పట్ట ణంలోని కెఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో క్రిస్మస్‌పండుగను పురస్కరించుకొని రాష్ట్రప్రభుత్వం ద్వారా విందు ఏర్పాటుచేశారు. నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి 8మండలాలకు చెందిన క్రిష్టియన్ సోదరులకు క్రిస్మస్‌శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుక లను కులమతాలకు అతీతంగా సంతోషంగా జరు పుకోవాలన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం క్రైస్తవుల అభి వృద్ధికి ప్రాధాన్యతనిస్తుందన్నారు. క్రిస్మస్ అనగానే ఏసుప్రభువు అందరికీ గుర్తుకువస్తారని అన్నారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి అధికమొత్తంలో నిధులు మంజూరుచేశారని తెలిపారు. రాష్ట్రంలో కొడంగల్‌ను ఆదర్శ నియోజ కవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియా డారు. ఇందులో భాగంగానే క్రిస్మస్ వేడుకలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, ప్రత్యేకాధికారి హన్మంత్ రావు, తహశీల్దార్‌లు విజయ్‌కుమార్, మహేష్, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు కొడంగల్ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, కృష్ణంరాజు, నర్సిములుగౌడ్, నాగులపల్లి నరేందర్, బాల్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, శంకర్‌నాయక్, అసీఫ్‌ఖాన్, ఆనంద్‌రెడ్డిలతో పాటు ఆయా చర్చీల పాస్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు కోర్టు ద్వారా నష్టపరిహారం అందిస్తాం



ఆర్‌టిబీ బాధితులతో సమావేశం నిర్వహిస్తున్న కీసర ఆర్‌డిఓ సైదులు

**ఘట్‌కేసర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఆర్‌ఓబీ బాధితులకు కోర్టులో డిపాజిట్ చేసి ఉన్న నష్టపరిహారం చెక్కులను అందించేం దుకు కృషిచేస్తామని కీసర ఆర్‌డిఓ సైదులు తెలి పారు. ఘట్‌కేసర్ మండలపరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో రైల్వేవంతెన నిర్మాణం, భూ సేకరణ, నష్టపరిహారం విషయమై నిర్వాసితులతో ఆయన సమావేశం నిర్వహించారు. బాధితులు తమకు చట్టప్రకారం మూడింతల పరిహారం, 60 గజాలస్థలం, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సమావేశం లో కోరారు. గతంలో భూసేకరణ చట్టం–2013 ప్రకారం నోటిఫికేషన్ జారీచేయగా 25మంది బాధి తులు పరిహారం తీసుకున్నారని, మిగతా 77 మంది బాధితుల్లో 13మంది పరిహారం కోసం ఇటీవలే కోర్టులో పిటిషన్ వేశారని, 54మంది కూడా కోర్టు ద్వారా తమకు రావాల్సిన పరిహారం చెక్కులను తీసుకోవాలని ఆర్‌డిఓ సైదులు సూచిం చారు. నష్టపరిహారం అధికంగా కోరుకునే బాధితు లు ఈచెక్కులు పొందిన తర్వాత సిసిఎల్ఏకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బాధితులకు పరిహారం అందించి ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా తగిన సహకారం అందిస్తామని ఆర్‌డిఓ హామీ ఇచ్చారు. మేడ్చల్ మాజీఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్‌లు మాట్లాడుతూ ఆర్‌ఓబి బాధితులకు నష్టపరిహారం చెక్కులు ఇప్పించేందుకు కృషి చేస్తు న్నామని న్యాయవాది ద్వారా తమచెక్కులు పొందా లన్నారు. ఇళ్లు కోల్పోయిన బాధితుల్లో అర్హత కల్గిన వారికి ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరు చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తామని నియోజకవర్గానికి 3,500ఇళ్ల చొప్పున కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. పదిమంది బాధితులు నష్టపరిహారం విషయమై హైకోర్టుకు వెళ్లి స్టేఆర్డర్ తెచ్చుకున్నారని ఘట్‌కేసర్ పట్టణాభివృద్ధి దృష్ట్యా వారు కూడా పరిహారం కేసు ఉపసంహరించుకొని పరిహారం చెక్కులను తీసుకొని ప్రభుత్వానికి సహక రించాలని వారు విజ్ఞప్తిచేశారు. గతంలో కొండా పూర్ ప్రభుత్వభూమిలో ఇచ్చిన 60గజాల ఇళ్ల పట్టాలకు సాధ్యమైతే జిల్లా ఇంచార్జ్‌మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్‌లతో చర్చించి స్థలం కేటాయించేం దుకు తమవంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో నయబ్ తహసీల్దార్లు భాస్కర్‌రెడ్డి, రాజేందర్, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మున్సిపల్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయ కర్త కొంతం అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి దీకొండ రఘు, న్యాయవాదులు కొమ్మిడి రాఘువరెడ్డి, చంద్రశేఖర్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బూరుగు చంద్రశేఖర్‌గుప్త, కొరుబోతు నాగరాజు, రహిముద్దిన్, జెఏసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, కమలాకర్, నగేశ్‌గుప్త, శ్రావణ్‌గౌడ్, అంజనేయులు, శివప్రదీప్‌రెడ్డి, ఫారూఖ్, రమేశ్, వెంకటేశ్‌గుప్త, నరేశ్‌గౌడ్, విజయ్‌గౌడ్, పవన్‌చారి, సిరాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** కేరళరాష్ట్రం శబరిమ లలోని అయ్యప్పస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. అయ్యప్పస్వామి ఆలయాన్ని దర్శించుకోవ డం ఆనందంగానూ, మనసు ప్రశాంతంగా ఉందని సంజీవరెడ్డి పేర్కొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**సిర్గాపూర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కడపల్ గ్రామానికి చెందిన సాయి అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందుకునేం దుకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కును మంజూరు చేయించగా మంగళవారం డిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి బాధితుడికి అందచేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్, నాయకులు యాదవ్‌రెడ్డి, గంగారాం, ప్రకాశ్‌పాటిల్ పాల్గొన్నారు.

## బోరు మోటారు మరమ్మతులు చేపట్టాలి

**చిన్నశంకరంపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంబాజీపేట గ్రామ ప్రజలు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోరు మోటారుకు మరమ్మత్తు చేయించి మంచి నీటి సమస్యను తీర్చాలని వారు కోరుతున్నారు. మంచి నీటి బోరు మోటార్ కాలిపోయి పది రోజులు గడుస్తున్నా సంబంధిత అదికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోరు మోటార్ కాలిపోవడం వల్ల త్రాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునిటి కోసం వ్యవసాయ బోరుబావులను ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. బోరు మోటార్‌కు మరమ్మత్తులు చేయించి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని యెడల ఖాళీ బిందెలతో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

**చిన్నశంకరంపేట, డిసెంబరు 24,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకే ఇస్తుందని జడ్పీ సీఈవో ఎల్లయ్య తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని లబ్దిదారుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు.

## అత్యుత్తమ ప్రతిభ చాటిన తండా బిడ్డా

**చిన్నశంకరంపేట, డిసెంబరు 24,ప్రభాతవార్త:** తండా బిడ్డ అత్యుత్తమ ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైంది. చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన రాజేశ్వరి,భాస్కర్‌ల కూతరు కార్తీక తూప్రాన్ లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. ఇటీవల అండర్–14 సాఫ్ట్ బాల్ ఆటలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. మంగళవారం జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలలో తెలంగాణ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించి, తుది పోటిలలో ఆంధ్రప్రదేశ్ జట్టుపై గెలుపొందింది. తెలంగాణ రాష్ట్రానికి మొదటి బహుమతిని తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించిన కార్తీకను సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివ, తండా వాసులు అభినందించారు.

## అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు దుకాణాలను మూసివేయాలి

**పటాన్‌చెరు, డిసెంబరు 24,ప్రభాతవార్త:** రెండు దుకాణాలకే అనుమ తులు ఉన్నప్పటికీ మరో ఐదు దుకాణాలలో కల్లు అక్రమంగా విక్రయిస్తున్నా రని గ్రామస్తులు నాగేష్‌గౌడ్, రాములు, ఆంజనేయులుగౌడ్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని భానూర్ గ్రామంలో వారు మీడియాతో మాట్లా డుతూ గ్రామంలో రెండు కల్లు దుకాణాలకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ గ్రామంలో విచ్చలవిడిగా కల్లు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వపరంగా రెండింటికే అనుమతులు ఉన్న ప్రభు గౌడ్, స్వామి గౌడ్, అనంతయ్య గౌడ్,నారాయణ గౌడ్,గంగయ్య గౌడ్‌లు వెంకటేష్ గౌడ్ దగ్గర కల్లులు కొనుగోలు చేస్తూ గ్రామంలో విక్రయిస్తున్నారన్నారు. ఎన్నిసార్లు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, అసలు మమ్ములను పట్టించుకోవడమే లేదని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. దుకాణాలను వేరొక వ్యక్తి తమ గ్రామంలో కల్లు దుకాణాలను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతూ మా పొట్ట కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే అక్రమంగా నిర్వహిస్తున్న దుకాణాలను మూసివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, డిసెంబరు 24,ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని 350 చర్చిలకు సొంత నిధులతో కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతికి, ప్రేమకు క్రిస్మస్ పండుగ ప్రతీక అని అన్నారు. దశాబ్ద కాలంగా నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత నిధులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిస్టియన్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టి యుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అతిక్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్ పంపిణీ

**పటాన్‌చెరు, డిసెంబర్ 24,ప్రభాతవార్త:** పేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఎండి గౌసియా బేగం భర్తను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తనకు అండగా నిలవాలని ఎమ్మెల్యే జీఎంఆర్ ను కోరగా.. కుట్టు మిషన్ కొనుగోలు చేసి అందించారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ప్రమోద్ గౌడ్, సత్తయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మేడ్చల్, డిసెంబరు 24. ప్రభాతవార్త :** మేడ్చల్ మేడ్చల్ మున్సిపల్ పరిధిలో 6వ వార్డులో రూ. 30 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అ వార్డు కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ప్రారంభించారు. వార్డులోని బృందావన్ కాలనీ, పోచమ్మ దేవాలయం వద్ద ఈ రోడ్డును వేయనున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయి, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, శంకర్, సంతోష్ గౌడ్, రమేష్, శంకర్, సంతోష్, బాలనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీ.. వ్యక్తి మృతి

**యాచారం, డిసెంబరు 24, ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. సిఐ నరసింహారావు కథనం ప్రకారం.. మండల పరిధిలోని తక్కలపల్లి తండాకు చెందిన ఆంగోతు హరినాయక్ (44) కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నాడు. మంగళవారం రోజువారీగా తక్కలపల్లి తండా వద్ద తన ఇంటి నుండి పొలానికి వెళుతూ రోడ్డు దాటుతున్న సమయంలో దేవరకొండ నుంచి హైదరాబాదుకు వెళ్తున్న కారు వేగంగా ఎదురుగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో హరినాయక్ తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం అతడిని హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. హరినాయక్‌కు భార్య ఇద్దరు కుమారులు. కుమారుడు ఒకరు అంగవైకల్యంతో ఉన్నారు. కారుతో ఢీ కొట్టిన వారు నల్గొండ జిల్లా పెద్దవూర మండలం కుకుడుచెట్టు తండాకు చెందిన వారిగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడ్చల్, డిసెంబరు, 24, ప్రభాతవార్త :** రోడ్డుపై పడి ఉన్న కంకరలో వాహనం అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేసన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మేడ్చల్‌మండలంలోని శ్రీరంగవరం పంచాయతీ అనుబంధ గ్రామం కుమ్మరిగడ్డ గ్రామానికి చెందిన మధు (33) ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆయన దిచక్ర వాహనం పై గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యలో రాయిలాపూర్ వైకుంతదామం వద్దకు రాగానే రోడ్డుపై ఉన్న కంకరలో వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టుకు డీ కొట్టాడు. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా అధిక లోడ్ కంకరతో వెళుతున్న టిప్పర్ లారీల నుండి రోడ్డుపై పడ్డ కంకర వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, ఈ విషయంలో అధికారులు పట్టించుకోకపోవడమే కారణమని గ్రామస్తులు ఆరోపించారు. ఇలాంటి ప్రమాదం జరుగకుండా కంకర మిషన్ల యాజామాన్యాలపై. అధిక లోడ్‌తో వెళుతున్న టిప్పర్ లారీలపై చర్యలు తీసుకోవాలని మృతుడి బందువులో ఆవేదనతో డిమాండ్ చేశారు. కాగా సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతుడిని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.